**Eenadu, Bangalore, Aug 14 2012**

# క్విజ్‌లో నగర విద్యార్థుల ప్రతిభ

**బెంగళూరు :** జాతీయ స్థాయి టీసీఎస్ ఐటీ క్విజ్ పోటీల్లో నగరానికి చెందిన సెయింట్ పాల్స్ ఆంగ్ల మాధ్యమ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి విజేతలయ్యారు. స్థానిక చౌడయ్య మెమోరియల్ హాల్‌లో వారం రోజులుగా పోటీలు జరుగుతున్నాయి. సోమవారం జరిగిన ఫైనల్ పోటీల్లో సెయింట్ పాల్స్ పాఠశాలకు చెందిన శిశిర్ ఉమేష్, ఆశ్రిత్ భరద్వాజ్ విజేతలుగా నిలిచారు. మొత్తం 90 పాఠశాలలకు చెందిన 1200 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారు. విజేతలకు నగర పోలీసు కమిషనర్ జ్యోతి ప్రకాష్ మీర్జా, టీసీఎస్ బెంగళూరు ఉపాధ్యక్షుడు నాగరాజ్ ఐజరీలు బహుమతులు అందజేశారు.